# రాజీవ్ గాంధీ ఇందిరా గాంధీ విగ్రహాలపై మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదు

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగలి వెంకట్ రెడ్డి**



**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు23:** దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం ఇందిరా గాంధీ కుటుంబం అలాంటి అమర వీరుల విగ్రహాలపై సంస్కారం లేకుండా మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడటం సమంజసం కాదని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగలి వెంకట్ రెడ్డి హెచ్చరించారు.శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి రాజీవ్ గాంధీ పేరు తొలగిస్తామని కేటీఆర్ అనడం అతిశయోక్తి గా ఉందన్నారు.రాష్ట్రంలో ఇందిరాగాంధీ విగ్రహాలు ఎక్కువ ఉన్నాయని అనడానికి కారణం ఏమిటి అని ప్రశ్నించారు. మరో నాలుగు సంవత్సరాలలో బిఆర్ఎస్ అధికారంలో రాగానే వాటిని తొలగిస్తే ప్రయత్నం చేస్తామని అనడం కేటీఆర్ అహంకారనికి నిదర్శనం అని అన్నారు.

## గ్రామ పంచాయతీ ఎలక్షన్ బూత్‌లను సందర్శించిన ఎంపీడీవో శివాని



**తొలి అక్షరం/నర్సంపేట(చెన్నారావుపేట),ఆగస్టు23:** మండల కేంద్రంలోని లింగగిరి గ్రామాన్ని ఎంపీడీవో శివాని సందర్శించడం జరిగింది.అలాగే గ్రామంలోని పారిశుద్ధ్యం,లింగగిరి ఎలక్షన్ బూత్‌లను సందర్శించి పరిశీలించడం జరిగింది. రానున్న పంచాయితీ ఎన్నికలకి సంబంధించినటు వంటి పోలింగ్ బూతుల మరమ్మత్తులకు సంబంధించినటువంటి పనులను గురించి ఎంపీడీవో గ్రామ అధికారులకు పరిపాలన సిబ్బందికి పలుసూచనలు చేశారు. భాగంగా గ్రామకార్య దర్శి శ్యాంప్రసాద్,ఏఎన్ఎం సుధారాణి,ఆశావర్కర్ బంటు అరుణ,మంద శ్రీలత,రాకం కరుణాకర్ యఫ్ఏ,గ్రామ పంచాయతీ సిబ్బంది దాసరి రమేష్,కారో బార్ పసునూరు సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలలో చిన్నారిని ఆశీర్వదించిన గోగుల రాణా ప్రతాప్ రెడ్డి




**తొలి అక్షరం/నర్సంపేట,ఆగస్టు23:** నియోజకవర్గంలోని మాధన్నపేట గ్రామానికి చెందిన గాధగొని రమ్య- ప్రియదర్శన్ గౌడ్ దంపతుల కూతురు తన్విక శ్రీ మొదటి పుట్టిన రోజు వేడుకలలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధ కృష్ణా,బీజే వైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను,నర్సంపేట మండల నాయకులు దొంతారబోయిన రమేష్, అంబేద్కర్, చెన్నారావుపేట మండల నాయకులు సాంబ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సాంబయ్యను పరామర్శించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు23:** మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రి కేయులు కదురు సాంబయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి కదురు సాంబయ్య స్వగృహానికి విచ్చేసి ఆయన ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని ధైర్యం చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దోర్నకల్ నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సొంటి రెడ్డి,రంజిత్ రెడ్డి,పెండం రామానంద్,మండల అద్యక్షులు భక్కి అశోక్,మార్కె ట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,పట్ట ణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, అద్వకేట్ బండి శివకుమార్,మండల నాయకులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, చల్ల శ్రీపాల్ రెడ్డి,ఈదునూరి ప్రభాకర్,పోలిశెట్టి భాను,మచ్చ వీరన్న,చల్ల పాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వం ఇచ్చిన జీవో 28కి వ్యతిరేకంగా నిరసన

**- గర్జించిన సీపీఎస్ ఉద్యోగవర్గం - జీవో 28 ప్రతుల దహనం - సిపిఎస్ ఉద్యోగ మండల బాధ్యులు తిగుళ్ల శ్రీనివాసరావు**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు23:** మేనిఫెస్టోలో ప్రకటించిన సిపిస్ ను అమలు పరచాలని తిరుమలాయపాలెం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిరసన కార్యక్రమంలో సిపిఎస్ మండల బాధ్యులు తిగుల్ల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నూతన పెన్షన్ విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలుపరిచే విధంగా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 ఆగష్టు 23 న తీసుకొచ్చిన జీవో 28కి వ్యతిరేకంగా ఖమ్మం జిల్లా సిపిఎస్ ఉద్యోగ,ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది.భోజన విరామంలో నల్ల బ్యాడ్జీలు ధరించి జీవో 28కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నూతన ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.జీవో 28కి వ్యతిరేకంగా మండల పరిషత్, కార్యాలయం ఆవరణలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరై తమ నిరసనను ప్రకటించారు.అనంతరం జిఓ 28 ప్రతులను దగ్ధం చేసి నూతన పెన్షన్ విధానంపై తమ వ్యతిరేకతను ప్రకటించారు.గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 28 తెలంగాణ సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని నిరసనలో పాల్గొన్న ఉద్యోగస్తులు ఆవేదన చెందారు.కనీస సామాజిక భద్రత లేకుండా ఉద్యోగుల మెడకు ఉరితాడుగా ఈ జీవో పరిణమించిందని అందువల్లే ఈ జీవో అమల్లోకి వచ్చిన తేదీ ఆగస్టు 23ను బ్లాక్ డేగా భావించి,జీవో ప్రతులను దహనం చేశామని సిపిఎస్ మండల భాద్యులు తిగుల్ల శ్రీనివాస రావు తెలియజేశారు.మేనిఫెస్టోను అమలు చేయాలని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో నూతన ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.గత బిఆర్ ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 28ఉద్యోగ, ఉపాధ్యాయ లోకానికి మరణ శాసనంగా పరిణమించిందని,ఆ జీవో వచ్చిన తేదీ అయిన ఆగస్టు 23ను నిరసన దినంగా పాటిస్తున్నామని తిగుల్ల శ్రీనివాస రావు, సీపీఏస్ ఉద్యోగ సంఘ మండల భాద్యులు,ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఏస్ ఉద్యోగులు అయిన పి. సూర్యనారాయణ మండల పంచా యతి అధికారి, లహరి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, పి.వెంకట రమణ, బానోత్ సునీత,సగ్గుర్తి వినోద్ కుమార్, జే.రాంలాల్, బి.నవీన్, యస్. అనిత, భవ్య, మాధవి, బాలాజీ, రాజశ్రీ, అనుష, జోస్న, నాగమణి, వెంకటేష్,రాణి,త్రివేణి, మనోజ్, తిరుమలాయపాలెం పంచాయతి కార్యదర్శులు,ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యో గుల సంఘం భాద్యులు యస్.కె.మీరా,శారద, రెవెన్యూ ఉద్యో గులు లక్ష్మణ్,ఇతర రెగ్యులర్ ఉద్యోగులు సంఘీభావం ప్రకటించారు.

# మండలంలో విస్తృతంగా డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలు

**- ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్**



**తొలి అక్షరం/ తిరుమలాయపాలెం, ఆగస్టు23:** మండల పరిధిలోని తెట్టెలపాడు, పిండిప్రోలు, తిప్పారెడ్డి గూడెం ,కేశవాపురం, పైనంపల్లి, జూపెడ,సోలిపురం, కాకరవాయి,బీరోలు,హైదర్,సాయి పేట,పడమటి తండా,మేకల తండా ఆయా



గ్రామ పంచాయతీలలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు.ఆయా గ్రామ పంచాయతీలలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలను ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ పర్యవేక్షించి ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులకు సిబ్బందికి తగు సూచనలు ఇచ్చి అన్ని వీధులు తిరుగుతూ అందరి ఇండ్లలో మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు.చుట్టు ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలను చైతన్యవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సూర్యనారాయణ,కార్యదర్శులు బానోత్ బాలాజీ నాయక్, అనుష, అఖిల్,వినోద్,రాహుల్,అనిత,భద్రమ్మ, రేవతి,రమ్య, కవిత,రమేష్, ప్రణయ్,ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు,ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయలబ్ది కోసమే బిఆర్ఎస్ ధర్నాలు

**- అర్హులైన వారందరికీ 2లక్షల రూపాయల రుణమాఫీ చేసి తీరుతాం**

**- కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కె.సంపత్ రెడ్డి**



**తొలి అక్షరం/నర్సంపేట(చెన్నారావుపేట),ఆగస్టు23:** రాజకీయ లబ్ది కోసమే బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారని కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు.సం పత్ రెడ్డి ఎద్దేవా చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2లక్షల రూపాయల రుణమాఫీ హామీ నెరవేర్చడంతో బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక కడుపుమంట,అసూయ,ఈర్ష్యతో రాజకీయ లబ్ది కోసం ధర్నాలు చేస్తున్నారని కిసాన్ కాంగ్రెస్ సెల్ మండల అధ్యక్షుడు కడుదురీ సంపత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఆనాడు రైతుల బాధలు కనబడలేదా?అని ప్రశ్నించారు.ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 50 వేల రూపాయలు అయిన మాఫీ చేసిందా అని ప్రశ్నించారు.ఎన్నికల ముందు హడావుడి చేసి ప్రొసీడింగ్స్ లేని పనులకు కేవలం పేపర్ల ప్రకటనలు ఇచ్చుకొని ఎన్నికల్లో లబ్ది పొందాలని చూశారని ప్రజలు బుద్ధి చెప్పిన బిఆర్ఎస్ నాయకుల తీరు మారలేదని అన్నారు.ఆనాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో రుణమాఫీ చేసిందో నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో హామీ ప్రకారం రైతులకు 2లక్షల రూపాయల హామీ నెరవేర్చిందని సాంకేతిక సమస్యలతో రుణమాఫీ కానీ వారు ఆందోళన చెంది మోసపూరిత బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు విని ఆగం కావొద్దని అన్నారు.అర్హత ఉండి రుణమాఫీ జరగని రైతులు స్థానిక వ్యవసాయ శాఖాధికారి కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు అందిచాలని అర్హులైన ప్రతి రైతుకు చెప్పిన మాట ప్రకారం 2లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేసి తీరుతుందని అన్నారు.ఇన్నాళ్లు అధికారంలో ఉండి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించిన మీరా మాకు నీతులు చెప్పేది అంటూ బిఆర్ ఎస్ నాయకులను ప్రశ్నిస్తున్నానని అన్నారు.హామీ ప్రకారం రాష్ట్రం తీవ్రంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా రైతుల సంక్షేమం కోసం వారిని రుణ విముక్తులను చేయడం జరిగిందని అన్నారు.ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని సూచించారు.

## సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

**- టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత**



**తొలిఅక్షరం/నెల్లికుదురు,ఆగస్టు23:** కేజీబీవీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని టీపిటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నెల్లికుదురు మండల శాఖ ఆధ్వర్యంలో పాఠశాలల సందర్శన,సమస్యల సేకరణ, సంఘ నిర్మాణ బలోపేత కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలలను సందర్శించారు.అనంతరం కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత మాట్లాడుతూ...కేజీబీవీ ఉపాధ్యాయుల బదిలీలు షెడ్యూల్ విడుదలను స్వాగతిస్తున్నామని,కానీ ఈ విద్యాలయాలలో పనిచేస్తున్న సిబ్బందికి అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్న పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. గురుకుల సంస్థల సిబ్బందితో సమానంగా పనిచేస్తున్నప్పటికీ వేతనాల్లో మాత్రం తీవ్ర వ్యత్యాసం ఉందని,సమాన పనికి సమాన వేతనం అనే నైతిక స్ఫూర్తికి ఇది పూర్తి విరుద్ధమన్నారు.గురుకుల ఉపాధ్యాయుల వేతనాలతో సమానంగా కేజీబీవీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వర్తింప చేస్తూ,కేజీబీవీ లో పనిచేస్తున్న బోధన,బోధనేతర సిబ్బందిని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలాస్టి రమేష్ మాట్లాడుతూ...ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది మాసాలు గడుస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు అందించాల్సిన బకాయిలు,పెండింగ్ డిఏలు చెల్లించకపోవడం,317 జీవో ద్వారా ఉత్పన్నమైన సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయాల పేరుతో కాలయాపన చేయడం సరికాదని, ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరచిన విధంగా సమస్యలు పరిష్కరిస్తూ విద్యారంగ పైన తన చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వై.యాకయ్య, మండలప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్,కార్యదర్శి మధుసూదన్ సలీం,జిల్లా కౌన్సిలర్ కే.వెంకటేశ్వర్లు, నవీన్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు23:** మేకల కిట్టయ్య కుటుంబానికి అండగా 50 కిలోల బియ్యని పాపయ్య పేట కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు.చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో ఇటీవల మేకల కిట్టయ్య కుమారుడు రాంబాబు అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.ఆపదలో ఉన్న పేద కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో పాపయ్యపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్ ఆధ్వర్యంలో రాంబాబు ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పిస్తూ మనోధైర్యం భరోసా కల్పిస్తూ 50 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, బీసీ సెల్ సహాయ కార్యదర్శి ఉప్పరి వీరస్వామి,కొండే భద్రయ్య,మొర్రి వీరస్వామి,మండల యూత్ ప్రధాన కార్యదర్శి సునీల్,సాయి,వినోద్, యూత్ అధ్యక్షుడు అనిల్,బోడ మన సింగ్,దేగల అశోక్,కంచ అశోక్ పాల్గొనడం జరిగింది.

## రాఖీకి డిపోకు అత్యధిక ఆదాయం సమకూర్చిన ఆర్టీసీ కార్మికులు

**- ఆర్టీసీ కార్మికులను అభినందించిన డిపో మేనేజర్ వి. పద్మావతి**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు23:** రాఖీ పండుగ సందర్భంగా 17వ తారీకు నుంచి 20వ తారీకు వరకు తొర్రూర్ డిపో నందు అదనపు ట్రిప్పులు తిప్పడం ద్వారా డిపోకి అత్యధిక ఆదాయము సమకూర్చడం జరిగిందని తొర్రూర్ డిపో మేనేజర్ వి. పద్మావతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సంద్భంగా ఆమె మాట్లాడుతూ..ఈ నెల 19వ తేదిన సుమారుగా 40లక్షల ఆదాయంతో 142 ఆక్యుపెన్సిరేసియాతో బస్సులను నడపడం జరిగిందని అన్నారు.వరంగల్ రీజియన్ పరిధి డిపోలలో ప్రథమ స్థానం రావడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా స్టేట్ వైస్ కార్పొరేషన్ లో ఏడో స్థానంలో తొర్రూర్ డిపో రావడం అభినందనీయం అన్నారు.ఉద్యోగులకు కండక్టర్లు,డ్రైవర్లు, సూపర్వైజర్లు అందరూ తమ బాధ్యతను నిర్వర్తిస్తూ కలిసికట్టుగా పని చేసినందుకు అందరికీ డిపో మేనేజర్ వి.పద్మావతి అభినందనలు తెలపడం జరిగింది.

